అధ్యాయము 19

# దేవునికి ఆయన ప్రజలకు మధ్య నిబంధన

దేవునికి మరియు ఇశ్రాయేలుకు మధ్యనున్న నిబంధన యొక్క మూలము నిర్గమ. 19లో నమోదు చేయబడెను. అది మొదలుకొని ఈ నిబంధన ఆయన ప్రజలతో దేవుని యొక్క వ్యవహారాలన్ని పరిపాలించుటకు చేయబడినది.

ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిన మూడు నెలల తర్వాత సీనాయి చేరుకొని, సీనాయి పర్వతము దిగువన స్థావరము ఏర్పరచుకొనెను (19:1, 2). అప్పుడు మోషే ఆ పర్వతముపైకి వెళ్లెను. అక్కడ దేవుడు అతడు ఇశ్రాయేలీయులకు అప్పటి వరకు చేసినవన్నీ తిరిగి చెప్పి, ఒకవేళ వారు ఆయన మాటలకు లోబడితే ఆయన వారిని ప్రత్యేక జనాంగముగా చేసెదనని అవకాశమిచ్చెను (19:3-6). మోషే దేవుడు ఇవ్వబోయే దానిని ప్రజలుకు మరలా చెప్పెను, మరియు వారు యెహోవా ఆజ్ఞాపించిన అంతటిని చేయుటకు అంగీకరించిరి (19:7, 8).

యెహోవా ఆ ప్రజలతో వ్యక్తిగతంగా మాట్లాడతానని చెప్పెను, అందుకు మోషే ఇశ్రాయేలీయులతో యెహోవాను ఎదుర్కొనుటకు తమ్ముతాము పవిత్రపరచుకొనవలెనని చెప్పెను. అయితే, ఎవ్వరు ఆ పరిశుద్ధ పర్వతము నొద్దకు రాకూడదు (19:9-15). మూడవ దినమున, దేవుడు తన సన్నిధితో ప్రజలకు కనపరచుకొనెను (19:16-19). అప్పుడు ఆయన ఆహారోనును తీసికొని పర్వత శిఖరముపైకి తిరిగి రావలెనని మోషేకు ఆజ్ఞాపించెను (19:20-25).

## దేవుని యొద్ద నుండి ఇశ్రాయేలీయులకు పిలుపు (19:1-9)

**1ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమునుండి బయలుదేరిన మూడవనెలలో, వారు బయలుదేరిననాడే మూడవనెల ఆరంభదినమందే, వారు సీనాయి అరణ్యమునకు వచ్చిరి. 2వారు రెఫీదీమునుండి బయలుదేరి సీనాయి అరణ్యమునకు వచ్చి ఆ అరణ్యమందు దిగిరి. అక్కడ ఆ పర్వతము ఎదుట ఇశ్రాయేలీయులు దిగిరి. 3మోషే దేవునియొద్దకు ఎక్కి పోవగా యెహోవా ఆ పర్వతము నుండి అతని పిలిచి - నీవు యాకోబు కుటుంబికులతో ముచ్చటించి ఇశ్రాయేలీయులకు తెలుపవలసిన దేమనగా 4- నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్ద రెక్కలమీద మోసి నా యొద్దకు**

**మిమ్ము నేతలు చేర్చుకొంటినో మీరు చూచితిరి. [5]కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. [6]సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము; నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇవే అని చెప్పగా [7]మోషే వచ్చి ప్రజల పెద్దలను పిలిపించి యెహోవా తన కాజ్ఞాపించిన ఆ మాటలన్నియు వారియెదుట తెలియపరచెను. [8]అందుకు ప్రజలందరు - యెహోవా చెప్పినదంతయు చేసెదమని యేకముగా ఉత్తరమిచ్చిరి అప్పుడు మోషే తిరిగి వెళ్లి ప్రజల మాటలను యెహోవాకు తెలియచేసెను. [9]యెహోవా మోషేతో - ఇదిగో నేను నీతో మాటలాడునప్పుడు ప్రజలు విని నిరంతరము నీయందు నమ్మకముంచునట్లు నేను కారు మబ్బులలో నీయొద్దకు వచ్చెదనని చెప్పెను. మోషే ప్రజల మాటలను యెహోవాతో చెప్పగా.**

**వచనములు 1, 2.** ఇశ్రాయేలీయులు **ఐగుప్తును** విడిచిన తర్వాత **మూడవ నెలలో అదే దినమున**[1] **సీనాయి అరణ్యమునకు** వచ్చిరి. John J. Davis "యూదా సంప్రదాయం ఈ సంఘటనను యూదా సంవత్సరం యొక్క మూడవ నెల మొదటి దినమున ఉంచెను" అని గమనించెను. అతడు "అదే విధమైన సంప్రదాయం పస్కా పండుగ తర్వాత యాభై రోజులకు ధర్మశాస్త్రమును ఇచ్చుటకు ఆపాదించును కాని ఇది చారిత్రాత్మకముగా[2] పరిగణించుటకు చాలా ఆధునిక మూలముగా కనబడును" అని కూడా చెప్పెను.

Umberto Cassuto సీనాయి ప్రత్యక్షతలో కలిగియున్న దినములను ఈ క్రింది విధముగా లెక్కించెను:

19:1 "అదే దినమున" అనేది ఆ నెల యొక్క మొదటి దినము.

19:3 "మోషే దేవుని యొద్దకు ఎక్కి పోయెను" తరువాతి రోజు పేకువనే, అది ఆ నెల యొక్క రెండవ రోజు. అదే రోజున, మోషే యెహోవా వాక్కులను ప్రజల వద్దకు తీసికొని వచ్చెను.

19:8 "మోషే తిరిగి వెళ్లి ప్రజల మాటలను యెహోవాకు తెలియచేసెను" అది ఆ నెల మూడవ దినము. తిరిగి, యెహోవా మోషేకు 19:9bలో కనుగొనబడే సూచనలు ఇచ్చెను; అప్పుడు మోషే ఆ సూచనలను తిరిగి ప్రజలకు చెప్పెను.

19:9 "మోషే ప్రజల మాటలను యెహోవాకు చెప్పెను" యెహోవా ప్రతిపాదనకు ప్రజల సమ్మతిని తరువాతి రోజు, ఆ నెల యొక్క నాలుగవ రోజు ఇచ్చెను.

19:10 "నేడును రేపు" అనేది ఆ నెల యొక్క నాలుగు మరియు ఐదవ రోజును సూచించును.

19:11 "మూడవ నాటికి" ఈ క్రమములో ఇది ఆ నెల యొక్క ఆరవ రోజు.[3]

Cassuto అతని లెక్కింపులో ఇలా చెప్తూ ముగించెను,

> పర్యవసానంగా ప్రత్యక్షత రోజు ఆ నెల యొక్క ఆరవరోజు, ఏదైతే ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమును విడిచిన తర్వాత ఏడవ వారము అంతముగా గుర్తించబడెను. సీనాయి పర్వతముపై వారముల పండుగను ప్రత్యక్షత రోజుతో జతచేయు పూర్వ సంప్రదాయం, స్పష్టముగా, మూలగ్రంథము యొక్క అసలు అర్థముతో అంగీకరించును.[4]

సీనాయికి ముందు ఇశ్రాయేలీయుల యొక్క ఆఖరి స్థావరము **రెఫీదీము** (17:1, 8) అని వాక్య భాగము చెబుతుంది. ఆ వాక్య భాగము దానికదే తిరిగి చెప్పును; వాస్తవాలు మూడు సార్లు కనబడును. కొందరు ఈ సంఘటనను వివిధ ఆధారాలకు ఆపాదించుదురు. అయితే, ఇది అనవసర పునరావృతం కాదు; ప్రతి నిబంధన ఒకదాని పై నొకటి వుండి, కథనమునకు సమాచారమును కలుపును. మూడు నిబంధనల యొక్క సంబంధము క్రింది విధముగా వర్ణించవచ్చు:

*వారు ఎక్కడ వున్నారు* (సాధారణ ప్రదేశము):
19:1: . . . **వారు సీనాయి అరణ్యమునకు వచ్చిరి.**

*వారు ఏమి చేసిరి* (వారు దిగిరి):
19:2: . . . **సీనాయి అరణ్యమునకు వచ్చి ఆ అరణ్యమందు దిగిరి . . .**

*వారు ఎక్కడ దిగిరి* (ప్రత్యేక ప్రదేశము):
19:2: . . . **అక్కడ ఆ పర్వతము ఎదుట ఇశ్రాయేలీయులు దిగిరి.**

ఆ పునరావృతం పర్వతం వద్ద ఇశ్రాయేలీయుల రాకను నొక్కిచెప్పుటకు అయివుండవచ్చు - సీనాయి పర్వతం, "దేవుని యొక్క పర్వతం" - ఏదైతే యెహోవా ఆ ప్రజలను తీసుకు వచ్చెదనని వాగ్దానము చేసెనో అది.[5] వారు ఐగుప్తును విడిచిన తరవాత మూడవ నెలలో, ఇశ్రాయేలీయులు సీనాయి పర్వతము దిగువన దిగిరి.

**వచనము 3.** ఇశ్రాయేలీయులు సీనాయి పర్వతము దిగువన విడసినప్పుడు, **మోషే దేవుని యొద్దకు** మొదటిసారి వెళ్లెను. మోషే **పర్వతముపై** ఉండగా, యెహోవా ఇశ్రాయేలీయులకు ఆయనతో ఒక నిబంధన సంబంధములోనికి వచ్చుటకు అవకాశమిచ్చెదనని అతనితో చెప్పెను. **యాకోబు కుటుంబీకులతో ముచ్చటించి ఇశ్రాయేలీయులకు తెలుపవలసినది** అనే కవితా పునరావృతం ఈ వాక్యములో కనబడును, ఈ అదే వ్యక్తీకరణలు అదే అర్థమును పంచుతాయి.

## సీనాయి పర్వతముపైకి మోషే వెళ్లుట[1]

*మొదటిసారి వెళ్లుట. యెహోవా ఒక నిబంధన ఇచ్చెను* (19:3-7). యెహోవా ఇశ్రాయేలీయులతో ఒక నిబంధన చేయుదునని చెప్పెను, మరియు మోషే క్రిందికి వెళ్లి యెహోవా ఇచ్చెదనని చెప్పినది తిరిగి చెప్పెను.

*రెండవమారు వెళ్లుట. ప్రజలు దానిని అంగీకరించిరి* (19:8-15). మోషే ఇశ్రాయేలీయుల యొక్క సమాధానమును దేవుని యొద్దకు తీసికొని వెళ్లి మరియు దేవుడు ఆ పర్వతముపైకి వచ్చుననే వర్తమానము పొందుకొనెను.

*మూడవమారు వెళ్లుట. ధర్మ శాస్త్రమును పొందుటకు దేవుడు ప్రజలను సిద్ధపరచెను* (19:20-25). ప్రజలను దేవుని సమీపించనివ్వకుండా ఉండాలని హెచ్చరించుటకు, మరియు మరికొందరితో తన యొద్దకు రావలెయునని చెప్పుటకు దేవుడు మోషేని పిలిచాడు; మోషే క్రిందికి వెళ్లి ప్రజలకు చెప్పెనని 19:25 చెబుతుంది. నిర్గమ. 20లో ఆ పర్వతము దిగువన ఆ గుంపునకు యెహోవా పది ఆజ్ఞలు ఇచ్చెను. ప్రజలు యెహోవా యొక్క స్వరమును అక్కడ వారి ప్రదేశము నుండి వినిరి. భయపడి, వారు బదులుగా మోషేను మాట్లాడమని అడిగిరి.

*నాల్గవమారు వెళ్లుట. దేవుడు ఆజ్ఞలను మోషేకు మరింత వివరముగా ఇచ్చెను* (20:21-23:33). మోషే "దేవుడున్న గాఢాంధకారమునకు సమీపింపగా" అనే వాక్యము ఆ పర్వతముపైకి మోషే యొక్క తర్వాతి ప్రయాణమును సూచించును. నిబంధన గ్రంథములోనున్న విధులను యెహోవా అతనికి ఇచ్చెను, మరియు మోషే ప్రజలకు ఈ ఆజ్ఞలను ఇచ్చి మరియు వ్రాసెను (24:3,4). 24:3లో మోషే క్రిందికి వెళ్లెను; కాని క్రిందికి వెళ్లక ముందు, అతడు మరల పైకిరావాలని మరియు ఇతరులను అతనితో కూడా తీసుకొని రావాలని ఒక వాక్యము పొందుకొనెను (24:1, 2).

*ఐదవమారు వెళ్లుట. దేవుడు ఇశ్రాయేలీయుల పెద్దలను కలిసికొనెను* (24:9-11). మోషే పెద్దలను తీసికొని పర్వతముపైకి ఎక్కిపోయెను, మరియు వారు యెహోవాతో చేసిన నిబంధనకు ఆమోదము తెలుపుచు అన్నపానములు పుచ్చుకొనిరి.

*ఆరవమారు వెళ్లుట. దేవుడు ప్రత్యక్ష గుడారమును గూర్చి ఉపదేశము ఇచ్చెను* (24:12-31:18). మోషే "ఆజ్ఞలను, ధర్మశాస్త్రమును, రాతిపలకలను" తీసికొనుటకు పైకి వెళ్లెను (24:12). అతడు ప్రత్యక్ష గుడారమును నిర్మించుటకు కూడా ఉపదేశము పొందెను. ఈ సారి అతడు అక్కడ రేయింబవళ్లు నలువది దినములుండెను (24:18). అతడు ఇశ్రాయేలీయుల శిబిరమునకు తిరిగి వచ్చినప్పుడు, దేవుని వ్రేలితో వ్రాయబడిన శాసనములుగల రాతి పలకలు అతనితో ఉండెను (31:18; ద్వితీ. 5:22) - కాని ఆ ప్రజలు విగ్రహారాధనలో వుండిరని అతడు కనుగొనెను (అధ్యా. 32).

*ఏడవమారు వెళ్లుట. దేవుడు నిబంధను పునరిద్ధరించగా మోషే రెండవసారి ధర్మ శాస్త్రమును పొందుకొనెను* (అధ్యా. 34). మోషే రెండు క్రొత్త రాతిపలకతో పైకి వెళ్లి, దేవునిని చూచి, రెండవ సారి పది ఆజ్ఞలను పొందుకొనెను, అతడు రేయింబవళ్లు నలువది దినములుండెను (34:28).

[1]పండితులు 19:9 మరియు 32:31 నుండి మరికొన్నిసార్లు వెళ్లినట్టు హేతుబద్ధంగా కనుగొనిరి.

**వచనము 4.** దేవుడు ఆయన ఇశ్రాయేలీయులకు ఏమిచేసెనో మాట్లాడుతూ తాను ఇచ్చుటకు సిద్ధపడినది చెప్పెను. ఆయన **ఐగుప్తీయులపై** తెగుళ్లు చేత మరియు సముద్రములో వారి సైన్యమును నాశనము చేయుట ద్వారా విజయము సాధించెను. ఆయన ఇశ్రాయేలీయులను అరణ్యములో **గద్ద రెక్కలపై మోసి** మరియు వారిని సీనాయి పర్వతము నొద్ద ఆయన కొరకు **తీసికొనివచ్చెను.** "గద్ద రెక్కలు" అనే రూపకం ఒక తల్లి గద్ద తన చిన్నబిడ్డను అవి ఎగరడం నేర్చుకొనుచుండగా మోసినట్లు అదే విధముగా దేవుడు ఇశ్రాయేలీయులను మోసెను (ద్వితీ. 32:11 చూడుము). ఈ చిత్రము దేవుని సున్నిత రక్షణ మరియు ఇశ్రాయేలీయులు పూర్తిగా ఆధారపడడం వివరించును. ఇశ్రాయేలీయులను ఆయనే ఆ పర్వతము నొద్దకు తీసికొనివచ్చుట ద్వారా, ఆయన ముందుగా చేసిన ఒక వాగ్దానమును దేవుడు పరిపూర్ణము చేసెను (3:12).

నిబంధన - చేయు క్రమమును మొదటిలో, దేవుడు నిబంధన యొక్క మూలమును ప్రకటించెను. ఆయన ఇశ్రాయేలీయులతో ఆ నిబంధన సంబంధములోనికి ఇశ్రాయేలీయుల నీతి వలన ప్రవేశించుట లేదు. నిజానికి, ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టినప్పటి నుండి, ఆ ప్రజలు తరచుగా వారినివారు అవిశ్వాసులుగా, మతిమరుపులుగా మరియు కృతఙ్ఞతలేనివారని నిరూపించుకున్నారు. కృప వలన, పితరులకు చేయబడిన వాగ్దానములను బట్టి, మరిముఖ్యముగా అబ్రాహాముతో చేయబడిన వాగ్దానములను బట్టి, దేవుడు ఇశ్రాయేలును ఎన్నుకొనెను. ఈ నిబంధన - ఇశ్రాయేలీయులు ఏమి చేశారు లేక దేవునికి ఏమి చేస్తానని వాగ్దానము చేశారు అనే దానిపై కాకుండా ఇశ్రాయేలీయుల కొరకు దేవుడు చేసిన గొప్ప క్రియలపై ఆధారపడియుంది (ద్వితీ. 7:6-8; 9:4-6).

**వచనము 5.** నిబంధనకు ఆయన స్వంత గొప్ప క్రియలే మూలము అని మాట్లాడిన తర్వాత, దేవుడు నిబంధన యొక్క విధులను వివరించారు. ఇశ్రాయేలీయుల యొక్క బాధ్యత [దేవుని యొక్క] **మాట శ్రద్ధగా విని** మరియు **నిబంధన అనుసరించి నడవడం** - ఒకే విషయాన్ని రెండు విధాలుగా తెలుపడం. దానికి బదులుగా, **సమస్తదేశ జనములలో స్వకీయ సంపాద్యముగా చేసికొని** దేవుడు ఇశ్రాయేలును ఆశీర్వదించును. ఇశ్రాయేలీయులను గురించి యింకేమి చెప్పినా, వారు పాత నిబంధనలో దేవుని ప్రత్యేకమైన ప్రజలని ఈ వాక్యం ధృవపరుస్తుంది.[6] దేవునికి ఇశ్రాయేలును ఎన్నుకొనే హక్కు ఉంది ఎందుకనగా **సమస్తభూమియు** ఆయనకే చెందును.

"నా స్వకీయ సంపాద్యము" అనే పరిభాష (לִי סְגֻלָּה, *li s$^{e}$gullah*) "నాకు విశేషమైన సొత్తు" (KJV), "నాయొక్క ఒక ప్రత్యేక నిధి" (NKJV), "నా ఐశర్యవంతమైన స్వాస్థ్యము" (NRSV; NIV), మరియు "నా వ్యక్తిగత స్వాస్థ్యము" (NJB) అని కూడా అనువదించబడెను. ఇతర గ్రంథాలలో ఆ వాక్యము కనబడును. అది దేవునితో ఇశ్రాయేలు యొక్క సంబంధమును కూడా వర్ణించును (ద్వితీ. 7:6; 14:2; 26:18; కీర్త. 135:4). *S$^{e}$gullah* అనే పదము దానికదే వెండి మరియు బంగారం వంటి వ్యక్తిగత నిధులచే వ్యక్తిగత సంపదలతో సంబంధం కెలిగి ఉంటుంది

(1 దిన. 29:3; ప్రసంగి 2:8). ప్రస్తుత వాక్య భాగములో, ఇతరమైనవి అన్నిటికంటే ఒక బహుమతిగా పొందిన స్వాస్థ్యముగా భాష సూచించును. అందువలన, దేవుని యొక్క "స్వకీయ సంపాద్య జనముగా" (CEV) ఉండే ఆధిక్యత ప్రత్యేక దీవెనలు సూచిస్తూ, ఆయన చెందినవారిని దేవుడు ఆశీర్వదిస్తూ చూచుకొనును.

**వచనము 6.** ఈ ఆలోచనకు దేవుడు ఇశ్రాయేలు **యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను** ఉందురనే వాస్తవమును జతచేసెను. "యాజక రూపమైన రాజ్యము" (מַמְלֶכֶת כֹּהֲנִים, *mamleketh koh$^{a}$nim*) "యాజక రాజ్యము" గా NRSVలో అనువదించబడినది. Walter C. Kaiser, Jr., నిజానికి, నాలుగు రక్షణాత్మక అనువాదాలు ఈ హెబ్రీ పదమునకు ఉండెనని చెప్పెను: "రాజులు, [అనగా,] యాజకులు," "రాజరిక యాజకత్వం," "యాజక రాజ్యము," మరియు "రాజులు (మరియు) యాజకులు."[7]

James Burton Coffman ఈ వాక్య భాగము "ఇశ్రాయేలీయులకు దేవుడు తరువాత ఇచ్చిన యూదుల యాజకత్వం అసలు ఉద్దేశం ప్రకారమైనది కాదు" అనునది ప్రతి విశ్వాసి ఒక యాజకుని వలే పనిచేయుట కొరకు దేవుడు మొదటిగా ఉద్దేశించాడని ప్రదర్శించడాన్ని ఉద్ఘాటించును.[8] అయితే, యాజక వ్యవస్థ దేవుని యొక్క ప్రణాళికలో తరువాత ఆలోచనగా లేక ఒక తక్కువ స్థాయి ప్రత్యామ్నాయంగా ఉండదు. ఆ యాజకత్వ వ్యవస్థ ప్రారంభించిన తర్వాత వెంటనే ఈసారి ఒక రాబోవుచున్న మేలుల ఛాయ (హెబ్రీ. 10:1), క్రొత్త నిబంధన క్రింద ఉన్న మనుష్యునితో దేవుడు వ్యవహరించే విషయమును తర్వాతి రోజుల్లోని ప్రజలు మరింత పూర్తిగా అర్థం చేసుకోవడానికి బలపరుస్తుంది.

Coffman యొక్క అభిప్రాయాలకు విరుద్ధంగా, చాలా మంది వ్యాఖ్యాతలు ఈ వాక్యమును వివరిస్తూ ప్రతి ఒక్కరు యాజకుల వలె కాకుండా మొత్తము దేశమును ఒక "యాజక రాజ్యము"గా, లేక యాజకత్వ రాజ్యముగా చెప్పెను. R. Alan Cole, ఉదాహరణకు, "ఇది ఇశ్రాయేలు యొక్క సార్వజనిక యాజకత్వపు హోదాను సూచిస్తుంది."[9] ఈ భావము *ఇశ్రాయేలు ఏరకమైన దేశముగా ఉండబోతుందో* వివరించును. John I. Durham ఆ వాక్యము "ఇశ్రాయేలు ఎల్లప్పుడు ఏమై ఉండాలో వివరించును: రాజకీయ నాయకుల బలము మరియు అనుకూలతపై ఆధారపడి పరిపాలింపబడకుండా యెహోవాలో విశ్వాసమున్న యాజలకులచే, పరిపాలించే దేశమునకు బదులుగా ఒక సేవచేసే దేశముగా ఆ రాజ్యము ఉండాలి"[10] అని చెప్పెను.

*ఆ దేశము ఏమి చేయాలి* అనేదానిపై రెండవ వివరణ. ఒక యాజక రాజ్యముగా, ప్రజలు యెహోవాను గూర్చిన తమ జ్ఞానమును ఇతర రాజ్యాల ప్రజలతో పంచుకొన వలసిన బాధ్యత ఉంది. Kaiser దానిని మంచిగా చెప్పెను: "ఆ దేశము మొత్తము ప్రపంచ దేశాలకు దేవుని యొక్క కృపకు మధ్యవర్తులుగా పనిచేయాలని, భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదింపబడునని అబ్రాహామునకు వాగ్దానము చేయబడినట్లు (ఆది. 12:3)."[11] Durham ఈ పరిభాష "యెహోవా యొక్క ఉనికిని ప్రపంచమంతా విస్తరింపచేయుటకు సమర్పించుకున్న" ఒక దేశంగా ఇశ్రాయేలును చూపిస్తుంది or ప్రతిబింబిస్తుంది అని Durham వ్యాఖ్యానించారు.[12]

ఇశ్రాయేలు ఒక "పరిశుద్ధ దేశము"గా, అనగా, దేవుని ప్రత్యేక పని కొరకు ఇతర దేశాలనుండి వేరుచేయబడిన దేశము. "పరిశుద్ధ" (קָדוֹשׁ, *qadosh*) అనేది ఏదైతే అంతర్గతంగా పవిత్రమైనదో (దేవుడు), అలాగే ఏదైతే పవిత్రమాయెనో (ఈ విషయంలో, ఇశ్రాయేలు) దానిని వివరిస్తుంది. పరిశుద్ధత దేవుని యొక్క దైవిక సన్నిధి నుండి, అలాగే దైవిక ఆచారాల నుండి ఉత్పన్నమైనది. "పరిశుద్ధ" వస్తువులు, స్థలాలు మరియు వ్యక్తులు సాధారణ లేదా అపవిత్రమైన వాటికి పూర్తి విరుద్ధంగా నిలబడియున్నాయి. పరిశుద్ధత దేవునితో ఉద్భవించుట వలన, దానికి మంచితనము మరియు పవిత్రత కలిగియుండును. "పరిశుద్ధ దేశము"గా ఉండటమంటే ఇశ్రాయేలుకు అర్థమేమిటో సవివరముగా తరువాత, ముఖ్యంగా లేవియకాండములో, వివరించబడింది.

**వచనములు 7, 8.** నిబంధన చేయు క్రమములో తదుపరి అడుగు ప్రజలు యెహోవా యొక్క షరతులను అంగీకరించడం. ఇశ్రాయేలు దేవుని యొక్క నిబంధన జనులుగా ఉండుటకు అర్హులు కాకపోయినా మరియు ఆ నిబంధన యొక్క విధులను నిబంధన నియమాలను నిర్దేశించలేకపోయినా, దేవుడు ప్రతిపాదించినవాటిని వారు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అవకాశమిచ్చెను. ఆ **ప్రజల** ప్రతినిధులైన **పెద్దలను** కలిసి రమ్మని **మోషే** పిలిపించి, **యెహోవా మాటలను** వారికిచ్చెను. బహుశా, ప్రజలు కూడా వచ్చియుండవచ్చు, లేక ఆ పెద్దలు మోషే చెప్పినది వారికి చెప్పియుండవచ్చు. ఫలితము ఇది: **అందుకు ప్రజలందరు - యెహోవా చెప్పినదంతయు చేసెదమని యేకముగా ఉత్తరమిచ్చిరి.**

ఇశ్రాయేలీయులతో దేవుని వ్యవహారం ఈ ఒప్పందం పై ఆధారపడిన నిబంధనగా మారింది. ఈ సమయము నుండి మొదలుకొని, "యెహోవా చెప్పినదంతయు" చేసెదమని చెప్పినదానికి ఇశ్రాయేలీయులు నమ్మకముగా నిబద్ధత కలిగియున్నంత వరకు, దేవుడు వారిని తన ప్రజలుగా ఆశీర్వదించెను. వారు ఎప్పుడైతే "యెహోవా చెప్పినదంతయు" చేయుటకు విఫలమయ్యిరో, అప్పుడు దేవుడు వారి రక్షణకర్తగా మరియు పోషకునిగా ఉంటానని చేసిన ప్రమాణము నుండి ఆయన విడిచిపెట్టబడెను.

తర్వాత, దేవుడు ధర్మశాస్త్రమును మరింత వివరముగా విశదపరచగా, ప్రజలు దేవునికి లోబడుటకు విఫలమైనప్పుడు వారు శాపము అనుభవిస్తారనునది స్పష్టమైనది. అయితే, ఇశ్రాయేలీయులు పాపము చేసినప్పుడు దేవుడు తన సంబంధాలను విడనాడడు. పాత నిబంధనలో, నిర్గమ. 19 నుండి మొదలుకొని, ఇశ్రాయేలీయులు ఎలా - లేక ఎంత తరచుగా, దేవునికి వారి వాగ్దానము నిలుపుటలో విఫలమాయెనో మరియు దానికి ఫలితముగా ఇశ్రాయేలు ఎలా దీవించబడి లేక శపింపబడెనో అనే చరిత్రయైయుంది.

ఈ నిబంధన వ్యవహారాలలో, **మోషే** మధ్యవర్తిగా పనిచేసెను. ఇశ్రాయేలుకు దేవుని ప్రతినిధిగా, అతడు దేవుని మాటను **ప్రజలకు** తెలిపేవాడు. అప్పుడు, ఇశ్రాయేలీయుల ప్రతినిధిగా దేవునికి, వారి స్పందనను అతడు **యెహోవాకు** ఇచ్చెను.

**వచనము 9. యెహోవా మోషేతో** ఆయన ఆ పర్వతము పైకి **కారు మబ్బులలో** వచ్చి, ఆయన మోషేతో మాటలాడునప్పుడు **ప్రజలు విని** మోషే యందు

**నమ్మికయుంచును** అని చెప్పెను (14:31 చూడుము). **మోషే** పర్వతముపై ఉండగా, 19:10-13లో ఉన్న మరిన్ని సూచనలు దేవుడు ఇచ్చెను.

## దేవునికి ఇశ్రాయేలీయులు ప్రతిష్టింపబడుట (19:10-15)

**[10]యెహోవా మోషేతో - నీవు ప్రజలయొద్దకు వెళ్లి నేడును రేపును వారిని పరిశుద్ధ పరచుము; వారు తమ బట్టలు ఉదుకుకొని [11]మూడవనాటికి సిద్ధముగా నుండవలెను; మూడవనాడు యెహోవా ప్రజలందరి కన్నుల ఎదుట సీనాయి పర్వతము మీదికి దిగివచ్చును. [12]నీవు చుట్టు ప్రజలకు మేరను ఏర్పరచి - మీరు ఈ పర్వతము ఎక్కవద్దు, దాని అంచును ముట్టవద్దు, భద్రము సుమీ ఈ పర్వతము ముట్టు ప్రతివానికి మరణ శిక్ష తప్పక విధింపబడవలెను. [13]ఎవడును చేతితో దాని ముట్టకూడదు, ముట్టినవాడు రాళ్లతో కొట్టబడవలెను లేక పొడవబడవలెను, మనుష్యుడుగాని మృగముగాని బ్రదుకకూడదు, బూరధ్వని చేయునప్పుడు వారు పర్వతముయొద్దకు రావలెననెను. [14]అప్పుడు మోషే పర్వతముమీద నుండి ప్రజల యొద్దకు దిగి వచ్చి ప్రజలను పరిశుద్ధపరచగా వారు తమ బట్టలు ఉదుకుకొనిరి. [15]అప్పుడతడు - మూడవనాటికి సిద్ధముగా నుండుడి; ఏ పురుషుడును స్త్రీని చేరకూడదు అని చెప్పెను.**

**వచనములు 10-13.** ప్రజలచే నిబంధన అంగీకరించబడిన తర్వాత, వారి అంగీకారము బాహాటముగా ప్రకటించబడాలి. ఈ అధికారిక ప్రకటన ఇశ్రాయేలీయులు అంగీకరించిన నిబంధనకు ఖచ్చిత అవసరాలను తెలుపును. అలాంటి పరిశుద్ధ కార్యక్రమమునకు ఇశ్రాయేలీయులు **యెహోవా**ను కలిసికొనుటకు వారినివారు **పరిశుద్ధపరచుకొన**వలసిన అవసరం ఉంది. యెహోవా అంతయు పరిశుద్ధుడు గనుక, ఏదైనా కార్యక్రమమునకు ఆయన మనుష్యులను కలిసికొనుటకు దిగివస్తే, జాగ్రత్తగా పరిగణించ వలెను. అందువలన, **మోషే** దేవునికి ఆయన ఇచ్చిన దాని గురించి ఇశ్రాయేలీయుల యొక్క స్పందన చెప్పిన తర్వాత, ఇశ్రాయేలీయులు ఆ ఆజ్ఞను పొందుకొనుటకు తమ్మునుతాము ఎలా పరిశుద్ధ పరచుకొనవలేనో దేవుడు సూచనలిచ్చెను.

యెహోవా ఇశ్రాయేలీయులు పరిశుద్ధపరచబడుట రెండు రోజులు జరుగవలెను, **మూడవనాడు ప్రజలందరి కన్నుల ఎదుట** ఆయన ప్రత్యక్షమగును. ఆ పరిశుద్ధ పరచుకొనుటలో భాగముగా, వారు వారి బట్టలను **ఉదుకుదురు**. అలాగే, **ఆ ప్రజలు ఆ పర్వతమును ముట్టకూడనంత** పరిశుద్ధముగా చూడవలెను; వారు దగ్గరకు వెళ్లకుండా ఒక **మేరను యేర్పరచ వలెను.** ఒకవేళ, నిజానికి, **ఆ పర్వతమును**, ఏ మనుష్యుడైనా లేక జంతువైనా ముట్టిన యెడల, అతడు చంపబడవలెను. అంతే కాకుండా, అతని పాపము, ఒక అర్థములో, వ్యాపించును. అపరాధము చేసినవాడు పర్వతమును ముట్టకుండనట్లుగా, వారిని చంపినవారు **అతనిని ముట్ట కూడదు**. అయితే, వారు అతనిని రాళ్లతో కొట్టి లేక బాణములతో పొడిచి చంపవలెను. కేవలం **బూర ధ్వని** మూడవ రోజున చేయబడినప్పుడే ప్రజలు **పర్వతముయొద్దకు రావలెను**. అప్పుడు కూడా, వారు పర్వతము పైకి వెళ్లకుండా పర్వతము దిగువన కూడవలెను.

**వచనములు 14, 15. మోషే ప్రజలకు** ఈ సూచనలిచ్చుటకు **పర్వతము** నుండి క్రిందికి తిరిగి వచ్చెను, మరియు వారు యెహోవా చెప్పినట్లు చేసిరి. మోషే, వారు దేవుని సన్నిధిని అనుభవించుటకు సిద్ధపడుటలో భాగంగా, ఆయన కనబడువరకు వారు లైంగిక సంబంధము నుండి దూరముగా ఉండవలెను (**స్త్రీని చేరకూడదు**). ఈ తాత్కాలిక మనుకోవటం అవసరం లేదు లైంగిక సంబంధాలు అంతర్గతంగా పాపముతో కూడినవి, కాని అవి ప్రజలను ఆచారబద్ధంగా అపవిత్రపరచును (లేవీయ. 15:18; 1 సమూ. 21:4; 2 సమూ. 11:6-11 చూడుము).

## ఇశ్రాయేలీయులు దేవుని ఎదుటకు వచ్చుట (19:16-25)

**16మూడవనాడు ఉదయమైనప్పుడు ఆ పర్వతముమీద ఉరుములు మెరుపులు
సాంద్రమేఘము బూర యొక్క మహాధ్వనియు కలుగగా పాళెములోని ప్రజలందరు
వణకిరి. 17దేవునిని ఎదుర్కొనుటకు మోషే పాళెములోనుండి ప్రజలను అవతలకు
రప్పింపగా వారు పర్వతము దిగువన నిలిచిరి. 18యెహోవా అగ్నితో సీనాయి
పర్వతముమీదికి దిగి వచ్చినందున అదంతయు దూమమయమై యుండెను. దాని
ధూమము కొలిమి ధూమమువలె లేచెను, పర్వతమంతయు మిక్కిలి కంపించెను. 19ఆ
బూరధ్వని అంతకంతకు బిగ్గరగా మ్రోగెను. మోషే మాటలాడుచుండగా దేవుడు
కంఠస్వరముచేత అతనికి ఉత్తరమిచ్చుచుండెను. 20యెహోవా సీనాయి పర్వతము
మీదికి, అనగా ఆ పర్వత శిఖరముమీదికి దిగి వచ్చెను. యెహోవా పర్వత శిఖరము
మీదికి రమ్మని మోషేను పిలువగా మోషే ఎక్కిపోయెను. 21అప్పుడు యెహోవా - ప్రజలు
చూచుటకు యెహోవా యొద్దకు హద్దుమీరి వచ్చి వారిలో అనేకులు నశింప కుండునట్లు
నీవు దిగిపోయి వారికి ఖండితముగా ఆజ్ఞాపించుము. 22మరియు యెహోవా వారిమీద
పడకుండునట్లు యెహోవా యొద్దకు చేరు యాజకులు తమ్ముతామే
పరిశుద్ధపరచుకొనవలెనని మోషేతో చెప్పగా 23మోషే యెహోవాతో - ప్రజలు సీనాయి
పర్వతము ఎక్కలేరు. నీవు - పర్వతమునకు మేరాలను ఏర్పరచి దాని
పరిశుద్ధపరచవలెనని మాకు ఖండితముగా ఆజ్ఞాపించితివనెను. 24అందుకు యెహోవా -
నీవు దిగి వెళ్లుము, నీవును నీతో అహరోనును ఎక్కి రావలెను. అయితే యెహోవా వారి
మీద పడకుండునట్లు యాజకులును ప్రజలును ఆయన యొద్దకు వచ్చుటకు మేరను
మీరకూడదు; ఆయన వారిమీద పడునేమో అని అతనితో చెప్పగా 25మోషే
ప్రజలయొద్దకు వెళ్లి ఆ మాట వారితో చెప్పెను.**

**వచనములు 16-19.** 19వ అధ్యాయంలో చివరి వాక్య భాగము దేవుని ప్రత్యక్షతనువివరించును, **మూడవ నాడు**, ప్రజలకు దేవుని ప్రత్యక్షత. **ఆ పర్వతము** పైకి యెహోవా దిగివచ్చుట చాలా ప్రభావితమైనది. మాటలపై మాటలు పోగుపేయబడుచున్నవి; చాలా త్వరితంగా ఒకదాని వెనుక ఒకటి చిత్రములు అనుసరించి వచ్చుచున్నవి, ఆయన ప్రత్యక్షత ప్రభావమును తీవ్రతరం చేసింది. రచయిత ఏదైతే వివరించలేని దృశ్యమో దానిని వర్ణించుటకు ప్రయత్నించుచుండెను. యెహోవా ప్రత్యక్షమైనపుడు ఈ క్రింది అంశాలు ఉన్నాయి:

1. ఉరుములు మరియు మెరుపులు
2. పర్వతముపైన ఒక సాంద్రమేఘము
3. ఒక బూర యొక్క మహాధ్వని
4. ఒక దూమమయమైన పర్వతము
5. యెహోవా అగ్నిలో దిగివచ్చుట
6. ధూమము కొలిమి ధూమమువలె లేచెను
7. ఒక స్థానిక భూకంపము, పర్వతమంతయు కంపించెను
8. అంతకంతకు బిగ్గరగా మ్రోగిన బూరధ్వని
9. యెహోవా మోషేకు ఉరుము వంటి కంఠస్వరముతో ఉత్తరమిచ్చెను.[13]

ఈ భావన - బ్రద్దలయిన దృగ్విషయం ప్రజల ఆసక్తిని మరియు శ్రద్ధను పొంది ఎవరితోనైతే ఒక నిబంధన లోనికి ప్రవేశించ బోవుచున్నారో అతనిపై దృష్టి యుంచిరి. దేవుడు ఒక మానవ రాజు కాదు లేక కనబడని విగ్రహమో కాదు, కాని ఎవరైతే **ఉరుమును మరియు మెరుపును** తన దాసులుగా వాడుకొనెనో, ఎవరైతే పర్వతమును కంపించెనో, ఎవరైతే **మేఘములో** మరియు **అగ్నిలో** కనిపించెనో అతడు! ఇశ్రాయేలీయులు అలా ఉంటే దేవునికి అవిధేయులై శిక్షనుండి మినహాయింపు పొందలేరని తెలుసుకున్నారు. దేవుడు మోషేతో మాట్లాడినప్పుడు వారు వినడానికి మరియు "నిరంతరము [మోషేయందు] నమ్మునట్లు" చేయడానికి దేవుడు ప్రజలకు తన ప్రత్యక్షతను ఉద్దేశించాడని చెప్పాడు (19:9). ఈ దృశ్యాలు మరియు ధ్వనులు వారిని మోషే ద్వారా దేవుడు త్వరలోనే ఇచ్చు ఆజ్ఞను పాటించుటకు ప్రభావితం చేయుటకు కూడా అనుటలో, అనుమానం లేదు.

ప్రజలు ఉరుములు మరియు మెరుపులు, **బూరధ్వని శబ్దము,** మరియు పర్వతముపై దేవుని సన్నిధిని సూచించే మేఘము, విని మరియు చూచినప్పుడు, వారు **వణకిరి.** అయితే, మోషే వారిని **దేవుని ఎదుర్కొనుటకు పాళెములోనుండి రప్పింపగా, వారు పర్వతము దిగువన నిలచిరి.** దేవుడు అప్పుడు మోషేతో సంభాషించెను: **మోషే మాటలాడుచుండగా దేవుడు కంఠ స్వరము చేత అతనికి ఉత్తరమిచ్చుచుండెను.**

**వచనములు 20-22.** తర్వాత, **యెహోవా పర్వత శిఖరము** మీదికి రమ్మని మూడవసారి **మోషేను పిలచెను.** ఆయన **మోషేకు ప్రజలను** ఖండితముగా వారిని నశింపకుండునట్లు పర్వతము నొద్దకు రావద్దని **ఆజ్ఞాపించుము** అని చెప్పెను. **యెహోవా యొద్దకు** చేరు **యాజకులు తమ్ముతామే పరిశుద్ధపరచుకొనవలెను**; ఒకవేళ వారు అలా చేయుటకు విఫలమైతే, **యెహోవా వారిమీద పడును.** మరియొక మాటలలో, దేవుడు తానే వారిని నాశనము చేయును.

"యాజకులు" ఎవరు? ఇంకను ధర్మశాస్త్రము ఇవ్వబడలేదు గనుక, అహారోను యాజకత్వం ఇంకను ప్రారంభించబడలేదు (28:1 చూడుము). స్పష్టంగా, ఈ యాజకులు ధర్మశాస్త్రమును బట్టి అహరోను యాజకత్వము స్థాపింపబడక ముందు

సేవ చేసినవారు. బహుశా, వారు యవ్వన పురుషులు, బహుశా ప్రతి కుటుంబములో మొదటి సంతానము, ఏవైతే దేవునికి సమర్పించబడెనో మరియు ప్రజల కొరకు బలులు అర్పించేవారు కావచ్చు (13:2; 24:5 చూడుము).[14]

**వచనములు 23-25. మోషేకు యెహోవా** ఎందుకు ఈ సూచనలను తిరిగి చెప్పుచున్నాడో అర్థం కాలేదు; అతడు **ప్రజలు** ముందుగానే ఆ పర్వతము నొద్దకు రాకూడదని చెప్పబడియున్నారు అని చెప్పెను. మోషే యొక్క క్లిష్టమైన స్పందన ముందే ఇవ్వబడి ఆ యొక్క కాంతిలో అర్థము చేసికొనతగినది (19:12).[15] అయితే, దేవుడు మోషేను **దిగి వెళ్లుము మరియు నీవును నీతో అహరోనును ఎక్కి రావలెను.** "మోషే ప్రకటన ఖండితముగా తిరస్కరించబడెను: 'దిగి వెళ్లుము' - నేను ఆజ్ఞాపించినది చేయుము, నా ఆదేశాలను ప్రశ్నించకుము" అని Cassuto వ్రాసెను.[16] మోషే మళ్ళీ ప్రజలను దగ్గరకు రాకూడదని హెచ్చరించవలసిన అవసరం ఉందని ఆయన (దేవుడు) సూచించాడు. అప్పుడు **మోషే** యెహోవా అతనికి చెప్పినది చేసెను.

ఇశ్రాయేలీయులు దేవునిని కలసికొనే సన్నివేశము మనోహరము. ధర్మశాస్త్రమును ప్రజలకు ఇచ్చుటకు ప్రతి వివరము స్థానములో ఉండెను.

## అన్వయము

### తన ప్రజలతో దేవుని యొక్క సంబంధము (19:1-8)

పాత నిబంధనలో ఏ ఇతర సంఘటన కూడా నిర్గమ. 19:1-8లో నమోదు చేయబడిన దానికన్నా ప్రాముఖ్యముగా కనబడదు. ఈ వాక్య భాగములో ఇశ్రాయేలీయులతో దేవుని యొక్క నిబంధన ఇశ్రాయేలుతో ఆయన సంబంధమును నిర్వచించి మరియు మిగతా పాత నిబంధనకు సరైన సందర్భమును ఏర్పాటు చేయును. ఈ నిబంధన దానికదే ముఖ్యమైయుంటుండగా, పాత నిబంధనలో ఇశ్రాయేలుతో దేవుని సంబంధము. ఈరోజు ఆయనతో మన సంబంధమును సమాంతరము చేయును అందువల్ల అది కూడా ప్రాముఖ్యము (1 పేతురు 2:9; గలతీ. 3:29). ఇశ్రాయేలీయులు ఒక నిబంధన ద్వారా దేవుని ప్రజలయ్యారు. మనము, కూడా, ఒక నిబంధన కలిగియున్నాము (హెబ్రీ. 8:6, 8). ఇశ్రాయేలుతో దేవుని యొక్క నిబంధన నేడు మనతో దేవుని ఒడంబడికకు ఒక ఛాయగా చూడవచ్చు.

*దేవునితో ఇశ్రాయేలీయుల యొక్క సంబంధము ఆయన దయగల క్రియలపై ఆధారపడెను . . . మరియు మనది కూడా అలాగే.* నిబంధన దేవుడు చేసిన దానితో ప్రారంభమగును: "నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్ద రెక్కల మీద మోసి నా యొద్దకు మిమ్ము నెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి" (19:4). ఇశ్రాయేలును విడిచిపెట్టాల్సిందిగా ఫరోను బలవంతము చేయుటకు ఐగుప్తులో తెగుళ్లును పంపించుట ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విడిపించాడు. దేవుడు ఇశ్రాయేలీయులను రక్షించుటకు మరియు ఫరో సైన్యమును నాశనము చేయుటకు సముద్రమును పాయలు చేసి మరియు మూసివేసెను. ఆయన

అరణ్యములో ఇశ్రాయేలీయుల అవసరతలను తీర్చి, నడిపించి (13:21, 22), నీరు (15:23-25; 17:2-6), ఆహారము (16:13-15), యుద్ధములో విజయము (17:8-13), మరియు నిర్మాహణా ఏర్పాట్లను (అధ్యా. 18) దయచేసెను. ఇశ్రాయేలు దేవుని విడుదలను లేక ఆశీర్వాదమును పొందుటకు తగినవారు కాదని మనకు గుర్తుచేయబడెను (14:10-12; 15:22-24; 16:19, 20, 28; 17:1-4; ద్వితీ. 7:6-8; 9:4-6). దేవుడు ఇశ్రాయేలీయులకు చేసినదంతయు ఆలోచించుము, అప్పుడు, "ఇశ్రాయేలు దేవుని కొరకు ఏమి చేసెను? ప్రత్యేకముగా, విడిపించబడుటకు ఇశ్రాయేలు ఏమి చేసెను?" అని అడుగుము. ఏమి చేయలేదు! వారు సణగిరి మరియు విసుకుకొనిరి. వారు అపనమ్మకస్తులుగా, కృతజ్ఞత లేనివారిగా, మరియు అవిధేయులుగా ఉండిరి. ఇశ్రాయేలీయులు రక్షణకు అర్హులు కారు.

చాలావరకు అదే విధముగా, దేవునితో క్రైస్తవుల యొక్క సంబంధము ఆయన చేనిన దానితోనే ప్రారంభమగును (రోమా. 5:6-9; 2 తిమోతి 1:9, 10; తీతు. 3:5). మనము కృపచేత రక్షింపబడినాము. దాని అర్థము మనము, ఇశ్రాయేలీయుల వలె, రక్షణకు అర్హత లేనివారము.

*దేవునితో ఇశ్రాయేలీయుల యొక్క సంబంధము ఆయన షరతులను అంగీకరించుదానిపై ఆధారపడియుంది . . . అలాగే మనది కూడా.* ఇశ్రాయేలుతో దేవుని యొక్క నిబంధన విధులను పరిగణించండి. దేవుడు ఇశ్రాయేలు నుండి ఏదో కోరియున్నాడు: ఆయన స్వరము విని మరియు ఆయన నిబంధనను పాటించుట (19:5, 6). ఇశ్రాయేలుకు దేవుడు ఆయన ఇవ్వబోవు దానిని అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు హక్కు ఇచ్చెను, కాని వారికి దేవుని నిబంధనలను మార్చుటకు లేక నిర్దేశించు అధికారము లేదు. ఇశ్రాయేలు ఆయన షరతులను అంగీకరించెను (19:8).

దేవుడు, మన కొరకు చాలా చేసెను, ఆయనతో సంబంధములోనికి ప్రవేశించుటకు మనకు అవకాశము ఇచ్చును. మనము ఆయన ప్రజలుగా వుండవచ్చు, కాని మనకు ఒక ఎంపిక ఉంది. ఆయన ప్రజలమగుటకు, మనము ఆయన షరతులను అంగీకరించాలి. మనము మనకు సరిపడేలా ఆ షరతులను మార్చి, దేవునితో మన సంబంధము కొరకైన షరత్తులను నిర్దేశించలేము లేక దేవుడు ప్రతిపాదించి యిచ్చినవాటికంటె తక్కువ చేయలేము. మనము ఆయన ఆజ్ఞాపించిన అన్నిటిని చేయుటకు నిబద్ధత కలిగియుండాలి. మనము క్రైస్తవులమైనప్పుడు, మనము ఒక వాగ్దానము చేస్తాము: "యెహోవా చెప్పిందంతయు మేము చేయుదుము!" మన నుండి ఆయన ఏమి కోరుకొనునో అదంతయు ఆ క్షణానికి మనకు తెలియదు. అయితే, ఇశ్రాయేలు వలె, మనము నిర్ణిత పరిమితి లేదా సరిహద్దులేని నిబద్ధతను చేయుదుము, "యెహోవా, నాకు ఇంకను నా నుండి కోరబడిన నిబద్ధత తెలియదు. అయినా, నేను నా జీవితమునకు నీ చిత్తమును నేర్చుకొని, దానిని చేయుదును" అని చెప్పుదుము.

*దేవునితో ఇశ్రాయేలీయుల యొక్క సంబంధము నిబంధన అనుసరించి కొనసాగించుటపై ఆధారపడును . . . మరియు అలాగే మనది.* ఇశ్రాయేలీయులు నిబంధనకు నమ్మకముగా ఉన్నంత కాలము, వారు దేవుని సంరక్షణ మరియు పోషణ

క్రింద ఉన్న దేవుని ప్రత్యేకమైన ప్రజలు. అయితే, ఆ ప్రజలు ఎప్పుడైతే ఆయన స్వరము వినకుండా లేక ఆయన నిబంధన అనుసరించకుండా ఉన్నారో, అతడు ఇశ్రాయేలీయులను వారి శత్రువులకు అప్పగించెను.

వారి ఓటమిలో అనేక పాపములు అంతర్లీనమై ఉన్నాయి. (1) వారు దేవుడు వారికేమి చేసెనో - వారిని కృప చేత ఎలా రక్షించెనో మరచిపోయిరి. (2) వారు అవిశ్వాసులతో చాలా సన్నిహితంగా, వాగ్దాన దేశంలో నివాసితులను పారద్రోలకుండా దానికన్నా ఒకరినొకరు వివాహముచేసికొనిరి. (3) వారు వారి హక్కులను జ్ఞాపకం చేసుకున్నారు కానీ వారి బాధ్యతలను మరచిపోయారు. వారు దేవుని యొక్క ప్రజలుగా ఉండుటను మరియు వారిమధ్యలో ఆయన సన్నిధిని కలిగియుండం వలన వారు ఘనపరచబడిరి, కాని వారు దేవుని ధర్మశ్రామును ఉల్లంఘించినను వారిని శిక్ష నుండి తప్పించు శక్తిని ఇచ్చు మందిరము వారి మధ్యలో ఉన్నట్లు జీవించారు (యిర్మీ. 7 చూడుము). వారు దేవుని యొక్క ప్రజలుగా ఉండు అధికారం ఆయన ప్రజలుగా జీవించుట ఒక గొప్ప బాధ్యతతో వచ్చెనని మరచిపోయిరి.

దేవునితో క్రైస్తవుల యొక్క సంబంధము అటువలె నిబంధనకు నమ్మకముగా వుండే నిబద్ధతపై ఆధారపడివుండును. చాలా తరచుగా, క్రైస్తవులు వారి ప్రమాణమునకు అపనమ్మకస్తులుగా ఉంటారు. (1) దేవుడు మన కొరకు ఏమి చేసెనో మనము మరచిపోవుదుము. (2) లోక వైఖరులచే మనము సోకబడి యుంurదుము. (3) మనము కొన్నిసార్లు మన అధికారాలను గుర్తుంచుకొందుము కాని మన బాధ్యతలను మరచిపోవుదుము. "దేవుని యొక్క ప్రజలుగా" వుండుటలో ఘనత పొందుదుము కాని ఈ స్థితి దాని బాధ్యలతో పాటుగా వచ్చెనని మరచిపోవుదము. వీరందరికీ ఇతరులకు వెలుగును ప్రకటించే బాధ్యత వున్నది, నశించుచున్న ఆత్మలను రక్షించుటకు ప్రయత్నించుట (1 పేతురు 2:9, 10).

*ముగింపు.* దేవుని ప్రజలగా ఉండుటకు మనకు ఎంతో గొప్ప అవకాశాన్నిచ్చాడు! ఆ ఆధిక్యత ఆయన ఆజ్ఞలకు కృతజ్ఞతతో స్పందించుటకు నడిపించును. మనము దీనిని, మొదటిగా, ఆయన పిల్లలు కావడం ద్వారా చేయుదుము. ఆయన ప్రజలుగా, ఆయనతో ఒక నిబంధన సంబంధములోనికి ప్రవేశించినప్పుడు చేసికొనిన నిబద్ధతలో జీవించేలా మనము ప్రయత్నించాలి.

## దేవుని యొక్క ప్రజలు (19:5, 6)

పాత నిబంధనలో ఇశ్రాయేలు దేశము దేవుని యొక్క ప్రజలుగా ఎలా ఉండెనో, క్రొత్త నిబంధన క్రింద సంఘము దేవుని యొక్క ప్రజలు. సంఘములో ఉన్నవారికి దీని అర్థం ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానాలు 1 పేతురు 2:9లో కనుగొందుము. (1) ఇశ్రాయేలు వలె, మనము ఒక "ఏర్పరచబడిన వంశము." ఈరోజు దేవునిచే ఎన్నుకోబడిన ప్రజలు శారీరిక ఇశ్రాయేలీయులు, కాదు కాని ఆత్మీయ ఇశ్రాయేలీయులు. మనము దేవుని యొక్క బహుమానమైన రక్షణను అంగీకరించుటకు ఎన్నుకొన్నాము గనుక మనము ఏర్పరచబడినవారము. (2) ఇశ్రాయేలు వలె, మనము "ఒక రాజులైన యాజక సమూహము." యాజకుల

యొక్క రాజ్యముగా, మనము "ఆత్మీయ అర్పణలు" ఇచ్చెదము (1 పేతురు 2:5; ప్రకటన 1:6; 5:9, 10 చూడుము). (3) ఇశ్రాయేలు వలె, మనము "ఒక పరిశుద్ధ జనము." దేవుడు పరిశుద్ధుడు గనుక మనము "పరిశుద్ధులుగా" ఉండవలెను (1 పేతురు 1:15, 16). (4) ఇశ్రాయేలు వలె, మనము "దేవుని సొత్తయిన ప్రజలము." క్రీస్తు యొక్క రక్తముచే కొనబడిన, మనము ప్రత్యేకమైనవారము. మన గొప్ప హక్కులు మన గొప్ప బాధ్యతతో వచ్చును: మనము దేవుని యొక్క ఔనత్యములను ప్రకటించాలి, "అన్యజనులకు ఒక వెలుగు"గా ఇశ్రాయేలు కూడా ఉండవలెను.

## దేవుని యొక్క మహోనియమైన పరిశుద్ధత (19:10-19)

దేవుడు దిగివచ్చినప్పుడు ప్రజలు పర్వతము యొద్దకు రాలేకపోయిరి. మనము సమీపించలేని దేవుని యొక్క "మహోనియమైన . . . పరిశుద్ధత" అర్థముచేసికొనవలెను (15:11). చాలామంది ప్రజలు ఆయనను స్నేహితునిగా, పితరునిగా ఎవరిని బాధ పెట్టకుండా ఉండునట్లు చూచును. మనము దేవుని ప్రేమామయునిగా చూడవలెను; అదే సమయంలో, సీనాయి పర్వతము పైకి దిగి భయము కలిగించినవానివలె అర్థము చేసికొనవలెను. "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ. 10:31).

## దేవుడు సరిహద్దులు ఏర్పరచెను (19:12, 23)

దేవుడు ఇశ్రాయేలీయులను పర్వతము నొద్దకు రాకుండా "మేరను ఏర్పరచి" నట్లుగా, ఆయన ఈరోజు తన పరిశుద్ధ వాక్యము చుట్టూ సరిహద్దులు ఏర్పరచెను (ద్వితీ. 4:2; 2 యోహా. 9; ప్రకటన 22:18, 19).

## రెండు పర్వతములు: సీనాయి మరియు సీయోను (19:16-19)

హెబ్రీ. 12 సీనాయి పర్వతము నుండి సీయోను పర్వతము విభేదించును. "సీయోను కొండ" అనే విషయములో సంఘము జతచేయబడెను. ఈరోజు క్రైస్తవులు ప్రజలను భయపెట్టే దానియొద్దకు రారు, కాని ఇంకా శ్రేష్టమైనదాని దగ్గరకు వెళ్లుదురు:

> స్పృశించి తెలిసికొనదగినట్టియు, మండుచున్నట్టియు కొండకును, అగ్నికిని, కారు మేఘమునకును, గాఢాంధకారమునకును, తుపానుకును, బూరధ్వనికిని, మాటల ధ్వనికిని మీరు వచ్చియుండలేదు. ఒక జంతువైనను ఆ కొండను తాకిన యెడల రాళ్లతో కొట్టబడవలెనని ఆజ్ఞాపించిన మాటకు వారు తాళలేక, ఆ ధ్వని వినినవారు మరి ఏ మాటయు తమతో చెప్పవలదని బతిమాలుకొనిరి. మరియు ఆ దర్శనమెంతో భయంకరముగా ఉన్నందున మోషే - నేను మిక్కిలి భయపడి వణకుచున్నాననెను. ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతల యొద్దకును, పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును,

సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు (హెబ్రీ. 12:18-24).

---

సూచనలు

[1]John I. Durham "అదే దినమున" అనే వాక్యమును వారు ఆ పర్వతమునకు చేరుకొనిన అదే రోజు, దేవునిని కలసికొనుటకు మోషే పర్వతము పైకి ఎక్కి వెళ్లెను. (John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 [Waco, Tex.: Word Books, 1987], 261.) [2]John J. Davis, *Moses and the Gods of Egypt* (Grand Rapids, Mich.: Baker Book House, 1971, 1986), 202, citing Francis D. Nichol, ed., *The Seventh-Day Adventist Bible Commentary* (Washington, D.C.: Review and Herald Publishing Association, 1953), 593, and C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1949), 89. James Burton Coffman పస్కా పండుగకు ఖచ్చితంగా యాభై రోజుల తర్వాత ధర్మశాస్త్రమును ఇచ్చుట జరిగినదనే సిద్ధాంతమును అంగీకరించును. (James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* [Abilene, Tex.: ACU Press, 1985], 259.) [3]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams నుండి స్వీకరించబడినది (Jerusalem: Magnes Press, 1997), 224-29. [4]Ibid., 229. [5]Cassuto, మరియొక వాక్య భాగమును పరిగణించి, "ఒక ప్రాముఖ్యమైన విషయమునకు మూడు వచనములు ఒక సాధారణ అక్షరాస్యత ఆచరణ కొరకు ఒప్పించబడునని వ్యాఖ్యానించెను (వ. 12-13; 21-22; 24)" (Ibid., 233). [6]ఇశ్రాయేలు మోషే యుగములో దేవునిచే ఏర్పరచబడిన దేశము. అయితే, క్రొత్త నిబంధన క్రింద, యూదులు మరియు అన్యజనుల మధ్య వ్యత్యాసము తొలగించబడెను (గలతీ. 3:26-29; ఎఫెసీ. 2:13-18). అందువలన, ఈ ప్రస్తుత యుగములో, శారీరకంగా యూదులుగా వున్నవారు (లేక ఇశ్రాయేలు ఒక దేశంగా) ఇంకను లోకము యొక్క ఇతర ప్రజల కంటె దేవుని చేత ఏర్పరచబడినవారు కాదు. [7]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 417. [8]Coffman పాపము వలన, ఇశ్రాయేలీయులు విశ్వాసులందరి యాజకత్వమును అధికారమును బలవర్ధకముగా పొందెనని నమ్మును. (Coffman, 259.) [9]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 145. [10]Durham, 263.

[11]Kaiser, 416. [12]Durham, 263. [13]బైబిలు అంతటిలో దేవుని యొక్క ప్రత్యక్షతలను అలాంటి వ్యక్తీకరణలు సాధారణం. [14]Kaiser, 419. [15]చాలామంది ఆధునిక వ్యాఖ్యాతలు నొక్కిచెప్పినట్లు, మోషే స్పందన కాదు, 19వ అధ్యాయము ఒక సంపాదకుడు ముక్కలుగా ఉన్న ఆధారాలను కలిపి సేకరించెననే సాక్ష్యము. (Cassuto, 235.) [16]Ibid., 234.